క్లుప్తంగా

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, లబ్ధిదారులు

మాకవరపాలెం: మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యమని తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు అన్నారు. వైఎస్సార్ చేయూత నాలుగో విడత నగదు విడుదల సందర్భంగా శుక్రవారం తామరం సచివాలయంలో లబ్ధిదారులతో కలసి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సీఎం జగన్ అమలు చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల వారు సీఎం జగన్‌కు అండగా ఉండి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చెల్లారత్నం, పార్టీ నేతలు నారాయణరావు, శ్రీధర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రూ.7.5 లక్షలతో కోటమ్మతల్లి గుడికి సీసీరోడ్డు



సీసీరోడ్డు వేస్తున్న సిబ్బంది

నాతవరం: స్థానిక కోటమ్మతల్లి ఆలయానికి వెళ్లే మట్టిరోడ్డుకు రూ.7.50 లక్షలతో సీసీరోడ్డు నిర్మిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నేత దివంగత అంకంరెడ్డి జమీలు ఇక్కడ సీసీరోడ్డు నిర్మించాలని గతంలో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, ఎంపీటీసీ సభ్యురా లు కరక రేణుక ఆధ్వర్యంలో మండల పరిషత్ నిధులు కేటాయించారు. రెండు రోజుల క్రితమే ప్రారంభించిన ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఎమ్మెల్యే ఆదేశాలతో జమీలు ఆశయ సాధనకు సీసీరోడ్డు వేస్తున్నామని ఎంపీపీతోపాటు నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు తెలిపారు.

తాగునీటి బోర్ల పనులు ప్రారంభం



అడిగర్లపాలెంలో నూతన బోరు నిర్మాణం

మాకవరపాలెం: మండలంలో నూతన బోర్లు నిర్మాణంతో తాగునీటి సమస్య తీరనుంది. అడిగర్లపాలెం, పోతలూరు గ్రామాల్లో శుక్రవారం చేతిపంపుల నిర్మాణం ప్రారంభించారు. ఈ గ్రామాల్లో ప్రజల విజ్ఞప్తితో ఎమ్మెల్యే ఉమా శంకర్‌గణేష్ ఆదేశాలతో ఎంపీపీ సత్యనారాయణ మండల పరిషత్ నుంచి నిధులు ఇచ్చా రు. దీంతో తమకు తాగునీటి ఇబ్బందులు తొలగినట్టు స్థానికులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మామిడిపాలెం సర్పంచ్ బుద్దా రమణ, వైఎస్సార్‌సీపీ నేత రుత్తల రాజు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి నిత్యావసర సరుకుల వితరణ



చిన్నారులకు భోజనాన్ని ఏర్పాటు చేసిన నాగేశ్వరరావు, తదితరులు

కె.కోటపాడు: అనాథ చిన్నారులకు తోడ్పాటు నందించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఉపాధ్యాయుడు వేచలపు నాగేశ్వరరావు తెలిపారు. వేపగుంటలో న్యూ కంపేషన్ ఫర్ ఇండియా అనాథాశ్రమంతోపాటు కె.కోటపాడు అనాథాశ్రమంలో చిన్నారులకు పది రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు వితరణగా అందించారు. వీటితోపాటు ఆశ్రమంలో 20 మంది చిన్నారులకు రాత్రి భోజనాన్ని ఏర్పాటు చేశారు. తాతమ్మ, నానమ్మ గుమ్మడి అప్పలనాయుడు, అచ్చెమ్మల జ్ఞాపకార్థంగా తన కుమారుడు ధన్విక్ ఆర్య పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు నాగేశ్వరరావు తెలిపారు.



చోడవరం స్వయంభూ గౌరీశ్వరాలయం వద్ద బారులు తీరిన భక్తులు



కొత్తకోట శివకేశవ ఆలయంలో అభిషేకాలు చేస్తున్న భక్తులు



నిండుగొండలో అభిషేకాలు చేస్తున్న భక్తులు



రావికమతం శివాలయంలో భక్తుల పూజలు

హరహర మహాదేవ...

- శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు
- కిటకిటలాడిన శైవక్షేత్రాలు

ముల్లోకాలకు అధిపతి.. సమస్త సృష్టికి కారణభూతుడు... సకల జనుల నుంచి అనునిత్యం పూజలందుకునే భోళాశంకరుడికి భక్తకోటి ప్రణమిల్లింది. మనసారా ఆరాధించింది. మహా శివరాత్రి సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో ఆలయ ప్రాంతాలు మార్మోగాయి.



ఎం. కోడూరు శివాలయంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న సర్పంచ్ సంజీవిరావు దంపతులు

చోడవరం: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా చోడవరం స్వయంభూ గౌరీశ్వరాలయంతోపాటు ముద్దుర్తి సంగమేశ్వర, జుత్తాడలో స్ఫటిక లింగేశ్వర స్వామి, ఐదు నందులతో శోభిల్లే గవరవరం శివాలయం, 300 ఏళ్ల చరిత్ర కలిగిన వెంకన్నపాలెం భోగలింగేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గౌరీశ్వరాలయం వద్ద దేవదాయ శాఖ ఈవో సత్యనారాయణ మూర్తి, ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు పప్పల జయదేవ్, ఆలయ కమిటీ చైర్మన్ గూనూరు సత్తిబాబుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం, మజ్జిగ, మంచినీరు సరఫరా చేశారు. జాగారం చేసేందుకు వేలాది మంది భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా సందడిగా మారింది. అన్నమాచార్య సంకీర్తనలు, కూచిపూడి నృత్యప్రదర్శన, భజనలు, కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ ఆకట్టుకుంది. ముద్దుర్తి సంగమేశ్వరస్వామి ఆలయం వద్ద శారదా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి వారిని దర్శించుకున్నారు.



ప్రత్యేక విద్యుత్ అలంకరణతో ఆలయ ప్రాంగణం

గొలుగొండ: ధారమఠం శివాలయం భక్తులతో కిటకిటలాడింది. తొలుత ఇక్కడ జలపాతాల వద్ద భక్తులు స్నానాలు ఆచరించి మహాశివుడును దర్శించుకున్నారు. 25 వేల మంది భక్తులు హాజరైనట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గొలుగొండ నుంచి ధారమఠం శివాలయానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపింది. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. నర్సీపట్నం రూరల్ సీఐ బి.హరి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను నర్సీపట్నం డీఎస్పీ మోహన్ పరిశీలించారు. ఎస్ఐలు కృష్ణారావు, రామారావు, ఉపేంద్ర, భీమరాజు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మండలంలోని పెద్దమిల్లు జంక్షన్‌లోని స్వయంభూ వామలింగేశ్వర, పి.పి.అగ్రహారంలోని అమృతేశ్వరస్వామి, గిడుతూరులోని గంగాధరేశ్వర ఆలయాల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. స్వయంభూ వామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికమైంది. గిడుతూరులోని గంగాధరేశ్వరస్వామి ఆలయంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు మూకల బాలకృష్ణ పూజలు చేశారు.



కె.కోటపాడు భీమలింగేశ్వరునికి పూజలు చేస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్

రోలుగుంట: మండలంలో శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. రోలుగుంట విశాలక్షి కాశీ విశ్వేశ్వర మృత్యుంజయ ఆలయ ప్రచార కార్యదర్శి పిల్లి శ్రీను పర్యవేక్షణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

బుచ్చెయ్యపేట: బుచ్చెయ్యపేట మండలంలో శివాలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. వడ్డాది, బుచ్చెయ్యపేట, విజయరామరాజుపేట, రాజాం, దిబ్బి డి, సీతయ్యపేట, నిమ్మలోవ, తదితర గ్రామాల శివాలయాల్లో పూజలు చేశారు.

రావికమతం: పవిత్ర మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రావికమతం, కొత్తకోట, మేడివాడ గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దాతలు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

చీడికాడ: మండలంలోని చీడికాడ, పెదగోగాడ, ఎల్.బి.పట్నం, తురువోలు, కోనాం, తదితర శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యే పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

కె.కోటపాడు: ఎ.కోడూరు భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి, ఆనందపురం, తదితర గ్రామాల్లో శివాలయాలతోపాటు చౌడువాడ కాశీ విశ్వేశ్వరాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కె.కోటపాడు శివాలయం వద్ద ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, ఉప సర్పంచ్ రెడ్డి అరుణ, గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు.



వడ్డాది శివాయంలో అభిషేకాల్లో పాల్గొన్న భక్తులు

నాతవరం: వి.బి. అగ్రహారం పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లేడుపూడి, సిద్ధిపట్నం శివాలయానికి భక్తులు పోటెత్తారు. చమ్మచింత శివాలయం వద్ద ఉత్తర వాహినిగా భాసిల్లుతున్న తాండవ నదిలో భక్తులు స్నానమాచరించి శివాలయంలో పూజలు చేశారు.

మాడుగుల/మాడుగుల రూరల్: మండలంలో జాలంపల్లి ఉమా భీమలింగేశ్వర స్వామి, జంపెన గుప్తలింగేశ్వర స్వామి, మాడుగులలో ఉబ్బలింగేశ్వరస్వామి, భీమలింగేశ్వరాలయాలులో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్థానిక మామిడివారి కళ్లాల వద్ద వైభవంగా పోతురాజుబాబు తీర్థం ఘనంగా జరిగింది. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ దర్శించుకున్నారు. మామిడి సత్తిబాబు, కర్రిబుజ్జి, పోమిరెడ్డి నూకరాజు, కొండబాబు, కర్రి రామారావు పాల్గొన్నారు. కె.జె.పురం ఉమా భీమలింగేశ్వరుని, కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో పూజలు చేశారు. ఎం. కోడూరు కాశీవిశ్వేశ్వరుని ఆలయంలో శివపార్వతులు కల్యాణం కమనీయంగా జరిగింది. అంతకు ముందు ఉత్సవ విగ్రహాలను సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు దంపతులు ఊరేగించారు.



మాడుగులలో స్వామివారిని దర్శించుకుంటున్న అనురాధ, తదితరులు



కె.జె.పురం శివాలయంలో ప్రసాద వితరణ



మాకవరపాలెం వామలింగేశ్వర ఆలయంలో భక్తుల పూజలు



ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లపై సిబ్బందితో మాట్లాడుతున్న నర్సీపట్నం డీఎస్పీ



చౌడువాడ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చీడికాడ శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



వి.బి. అగ్రహారం పురాతన శివాలయంలో శివలింగానికి పూజలు చేస్తున్న పురోహితులు



సీఎం జగన్‌తో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీకాంత్

అదే ఆత్మీయ పలకరింపు..

నర్సీపట్నం: 'లక్ష్మీకాంత్ అన్నా.. బావున్నావా..' అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నాయకుడు డాక్టర్ లక్ష్మీకాంత్‌ను ఆప్యాయంగా పలకరించారు. అనకాపల్లి మండలం పిసినికాడలో వైఎస్సార్ చేయూత పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని హెలిప్యాడ్ వద్ద వైఎస్సార్‌సీపీ నేత డాక్టర్ లక్ష్మీకాంత్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

జిల్లా స్థాయి ఎడ్ల పోటీల విజేత దేవరాపల్లి

దేవరాపల్లి: స్థానిక ఒడ్డు చింతల కల్లాల్లో దేముళ్లమ్మ పేరంటాలు తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉమ్మడి విశాఖ, విజయనగరం జిల్లాల నుంచి 27 ఎడ్లబళ్లు పాల్గొన్నాయి. వీటి మధ్య హోరా హోరీగా సాగిన పోటీల్లో దేవరాపల్లి వీరాంజనేయ ఎడ్లు విజేతగా నిలిచాయి. ద్వితీయ, తృతీయ స్థానాల్లో వల్లంపూడి, లెక్కలవానిపాలెం, తర్వాత నాలుగు నుంచి 11వ స్థానం వరకు వరుసగా కేఎల్‌బీ పట్నం, వావిలపాడు, లెక్కలవానిపాలెం, చుక్కపల్లి, ఎం. కోటపాడు, కొత్తబోయపాడు, నర్సాపురం, లెక్కలవానిపాలెం నిలిచాయి. వీరికి రూ.15 వేలు, రూ.12 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.5 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.1500, రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతులను డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు ప్రదానం చేశారు. ఈ పోటీలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, జేసీఎస్ మండల కనీ ్వనర్ కేవీ రమణ, గండిపడాల అప్పలరాజు, గండు రాంబాబు, సోమిరెడ్డి పేరునాయుడు, వేచలపు అప్పలనాయుడు, కొల్లి ఈశ్వరరావు, కొరుపోలు శ్రీను, నాయకులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

ఘనంగా పేరంటాలు తీర్థ మహోత్సవాలు

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక పూజలు



వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకుంటున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: మహా శివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం ఒడ్డు చింతల కల్లాల్లో దేముళ్లమ్మ, తగరంపూడి కల్లాల్లో మణమ్మ, కొల్లి వారి కల్లాల్లో శ్రీనివాసమ్మ పేరంటాల తీర్థ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా చోట్ల పేరంటాలను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దర్శించుకున్నారు. దేవరాపల్లిలో వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ నాలుగు చోట్ల అన్న సమారాధనలను ఆయన ప్రారంభించారు. తగరంపూడి వారి కల్లాల వద్ద మహిళల కోలాట ప్రదర్శనల ఆకర్షణగా నిలిచింది.



తగరంపూడి కల్లాల్లో ప్రత్యేక ఆకర్షణగా మహిళల కోలాట ప్రదర్శన

ఘనంగా జానకిలమ్మతల్లి పండగ

గొలుగొండ: మండలంలో చిన్నయ్యపాలెం, కొత్తమల్లంపేట గ్రామాల్లో శుక్రవారం జానకిలమ్మతల్లి పండగ ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో ఆలయాల వద్దకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏటా మహా శివరాత్రి ప్రారంభం రోజున ఇక్కడ అమ్మవారి పండగ నిర్వహించడం ఆనవాయితీ. చిన్నయ్యపాలెం ఆలయం వద్ద అన్నసమారాధనను కమిటీ సభ్యు లు ఏర్పాటు చేశారు.

వైఎస్సార్‌సీపీతోనే మహిళా సాధికారిత

ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



సన్మానం పొందిన మహిళా ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే గణేష్, కళావతి దంపతులు

నర్సీపట్నం: మహిళా సాధికారితే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ, సామాజిక రంగాల్లో పెద్దపీట వేశారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మహిళా ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే గణేష్, కళావతి దంపతులు మహిళా దినోత్సవ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయ, సామాజిక రంగాల్లోనే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమం మహిళల పేరున ఇస్తున్నామన్నారు. ఇళ్ల స్థలాలు, పట్టాలు మహిళల పేరున ఇచ్చామన్నారు. మహిళా అభ్యున్నతి కోసం సీఎం కట్టుబడి ఉన్నారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బేతిరెడ్డి రత్నం, యాదగిరి మణి, దాడి కృష్ణవేణి, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, కర్రి చైతన్య, ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, మణికుమారి, జెడ్పీటీసీలు కాపారపు అప్పలనర్స, పెట్ల సత్యవేణి, పార్టీ టౌన్ అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, ఎస్సీ సెల్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, వైస్ ఎంపీపీలు ఇన్నం రత్నం, జక్కు నాగమణి, పార్టీ కమిటీ సభ్యులు సమ, లలిత, అరుణ, అన్నపూర్ణ, వరలక్ష్మి, శారద పాల్గొన్నారు.



వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం పొందిన మహిళా కానిస్టేబుళ్లు, ఏఎన్ఎం

మాడుగుల రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కింతలి-గాదిరాయి వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా ఉద్యోగులను సన్మానించారు. జంపెన వాసవీమాత ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పుట్టా మోహన్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల పోలీసు స్టేషన్‌కు చెందిన ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లను, జె.డి.పేట, సత్యవరం సచివాలయ ఏఎన్ఎంలను శాలువాలతో సన్మానించి, చీరలు అందజేశారు. కార్యక్రమంలో కింతలి-గాదిరాయి వాసవీ క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి అర్జునరావు, రీజనల్ అధ్యక్షుడు శ్రీనాథు కన్నయ్యశెట్టి, ఉపాధ్యక్షుడు కోట్యాడ గున్నయ్యశెట్టి, కార్యదర్శి మేడిశెట్టి అప్పారావు, జోన్ చైర్మన్ నాచు గున్నయ్యశెట్టి, క్లబ్ సభ్యులు, వాసవీ మహిళలు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు

చీడికాడ: అంకితభావంతో విధులు నిర్వహించిన ఇద్దరు మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాలు ప్రదానం చేశారు. చినగోగాడ క్లస్టర్ గ్రేడ్ -1 అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎలుసూరి ఈశ్వరమ్మ, కోనాం గ్రామ సచివాలయం మహిళా పోలీసు రమాదేవిలకు శుక్రవారం అనకాపల్లిలో ఎంపీ భీశెట్టి సత్యవతి అవార్డులు అందించారు. కార్యక్రమంలో ఆర్జేడీ చిన్మయదేవి, పీడీ అనంతలక్ష్మి పాల్గొన్నారు.



ఎంపీ సత్యవతి నుంచి అవార్డులు అందుకుంటున్న ఈశ్వరమ్మ



ఎంపీ సత్యవతి నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న కార్యకర్త రామకృష్ణవేణి

ఉత్తమ సేవలకు అంగన్‌వాడీ కార్యకర్తకు ప్రశంసాపత్రం

నర్సీపట్నం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవలకు గుర్తింపుగా నర్సీపట్నం అంగన్‌వాడీ కార్యకర్త సిహెచ్. రామకృష్ణవేణిని డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఎంపవర్‌మెంటు ఆఫీసర్ ఎంపిక చేశారు. ఈ మేరకు ఆమెకు అనకాపల్లి ఎంపీ బి.వి.సత్యవతి ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేశారు. ఈ నేపథ్యంలో తనపై మరింత బాధ్యత పెరిగిందని కార్యకర్త పేర్కొన్నారు.

చదువుతోనే ఉన్నత ఉద్యోగావకాశాలు



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందిస్తున్న ఎంఈవో సత్యనారాయణ, దాత రామారావు

కె.కోటపాడు: మంచిగా చదువుకోవడం వల్ల విద్యార్థులు ఉన్నత ఉద్యోగావకాశాలు పొందగలరని ఎంఈవో కె.సత్యనారాయణ తెలిపారు. గురువారం రాత్రి స్థానిక హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు ఉత్సాహంగా సాగింది. ముఖ్యఅతిథిగా ఎంఈవో మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులను సాధించాలని సూచించారు. అనంతరం ఎ.కోడూరుకు చెందిన దొగ్గ మల్లమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామారావు పదో తరగతికి చెందిన వంద మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. హెచ్ఎం పద్మావతి, పీఎంసీ కమిటీ చైర్మన్ బోకం సత్యనారాయణ, బోకం ఎర్రునాయుడు, మురళీకృష్ణ, మల్లాది కామేశ్వరరావు, ఎంపీటీసీ బంగారి లక్ష్మి పాల్గొన్నారు.